GROUP - 'A'

# ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు

50వ సమావేశం

2026వ సం॥ ఆగస్టు 20వ తేది గురువారం

వాగ్రూపమున అడుగబడు ప్రశ్నల జాబితా

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL

Fiftieth Session

## List of Questions for Oral Answers

Thursday, the 20th of August, 2026

**31.**

### "పిఎం విద్యాలక్ష్మి" పథకం

***14421-Q-** శ్రీ వంక రవీంద్రనాథ్:- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గత నాలుగు సంవత్సరాలలో 'పిఎం విద్యాలక్ష్మి' పథకం క్రింద లబ్ధిపొందిన విద్యార్థుల సంఖ్య ఎంత;

(ఆ) వార్షిక కుటుంబ ఆదాయం రూ. 4.50 లక్షల కంటే తక్కువ మరియు రూ. 4.50 లక్షల నుండి రూ. 8.00 లక్షల మధ్యలో ఉన్న లబ్ధిదారుల వివరములు ఏమి;

(ఇ) రాష్ట్రంలో ఈ పథకం తక్కువగా వినియోగించడానికి గల కారణములు మరియు విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు తీసుకున్న చర్యలు ఏమి?

**32.**

### గోదావరి పుష్కరాలకు నిధులు

***14477-Q-** శ్రీ సోము వీర్రాజు:- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాబోయే గోదావరి పుష్కరాలు-2027 కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఆ) ఈ విషయంలో తూర్పు గోదావరి మరియు పశ్చిమ గోదావరి జిల్లాల నుండి అందిన ప్రతిపాదనల ప్రస్తుత స్థితి ఏమి;

(ఇ) 'పూర్వోదయ' మరియు 'సాస్కి' పథకాల కింద ఆ జిల్లాలకు ప్రత్యేక నిధులను కేటాయించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఈ) అవసరమైన అభివృద్ధి పనుల కోసం ఈ పథకాల కింద నిధులు కేటాయిస్తారా; అయినచో, ఆ వివరములు ఏమి?

**31.**

### "P.M. VIDYALAXMI" SCHEME

***14421 - Q -** Sri Vanka Ravindra Nath :- Will the MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) the number of students benefitted under P.M. Vidyalaxmi scheme during the last 4 years;

(b) the details of beneficiaries having annual family income below Rs.4.50 lakh and between Rs.4.50 lakh & Rs.8.00 lakh;

(c) the reasons for lower utilisation of the scheme in the state and the steps taken to create awareness among the students?

**32.**

### FUNDS FOR GODAVARI PUSHKARALU

***14477-Q-** Sri Somu Veerraju :- Will the MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT be pleased to state:

(a) whether the Government has any proposal to allocate special funds for the forthcoming Godavari Pushkaralu-2027;

(b) the present status of the proposals received from the East Godavari and West Godavari districts in this regard;

(c) whether there is any proposal to allocate special funds to those districts under the Purvodaya and SASCI schemes;

(d) whether funds will be allocated under these schemes for the development of the required; if so, the details thereof?

33.

## కాపు కార్పొరేషన్‌కు నిధులు

***14481-Q -** శ్రీ తోట త్రిమూర్తులు:- వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వం, రాష్ట్రంలోని కాపు కార్పొరేషన్‌కు ఛైర్మన్‌ను నియమించినదా;

(ఆ) అయినచో, 2024-25, 2025-26 మరియు 2026-27 ఆర్థిక సంవత్సరాలలో సదరు కార్పొరేషన్‌కు కేటాయించిన మరియు ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత; ఆ వివరములు ఏమి?

33.

## FUNDS TO KAPU CORPORATION

***14481-Q-** Sri Thota Thrimurthulu:- Will the MINISTER FOR BACKWARD CLASSES WELFARE be pleased to state:

(a) whether the Government has appointed a chairman to the Kapu Corporation, in the state;

(b) if so, the quantum of funds allocated and the funds spent by the said corporation therein during the financial years 2024-25, 2025-26 and 2026-27; the details thereof?

34.

## విద్యా హక్కు చట్టం

***14469- Q -** శ్రీమతి కావలి గ్రీష్మ ప్రసాద్, శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, శ్రీ పేరాబత్తుల రాజశేఖరం:- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం (ఆర్‌టిఇ) క్రింద ప్రవేశం పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత;

(ఆ) అందుకు అనుసరించిన విధివిధానాలు ఏమి;

(ఇ) సదరు చట్టాన్ని అమలు చేయుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమి?

34.

## RIGHT TO EDUCATION ACT

***14469-Q-** Smt. Kavali Greeshma Prasad, Sri Bhumireddy Ramagopal Reddy, Sri Peraabathula Rajasekharam:- Will the MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) the number of students admitted in the private schools under the Right to Education (RTE) Act;

(b) the modalities adopted therefor;

(c) the steps taken by the Government for implementation of the said Act?

35.

## మహిళలకు ఆర్థిక సాయం

***14452- Q -** శ్రీమతి వరుదు కళ్యాణి, శ్రీమతి ఎస్. మంగమ్మ:- ఎమ్ఎస్ఎమ్ఇ, సెర్ప్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అర్హులైన మహిళలకు ప్రభుత్వం ఏమైనా ఆర్థిక సహాయం అందిస్తున్నదా;

(ఆ) అయినచో, లబ్ధిదారుల వివరాలు మరియు అందుకొరకు ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత;

(ఇ) లేనిచో, అందుకు గల కారణాలు; ఎప్పటిలోగా వారికి ఆ సహాయం అందిస్తారు?

35.

## FINANCIAL ASSISTANCE TO WOMEN

***14452-Q-** Smt. Varudu Kalyani, Smt. S. Mangamma:- Will the MINISTER FOR MSME, SERP be pleased to state:

(a) whether the Government is providing any financial assistance to eligible women;

(b) if so, the details of beneficiaries and the quantum of funds spent therefor;

(c) if not, the reasons therefor; the time by which the assistance will be provided to them?

36.

## రాయలసీమ ఎత్తిపోతల పథకం

***14429- Q-** సర్వశ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, బి. తిరుమల నాయుడు, బీద రవిచంద్ర:- జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిచిపోయినవా;

(ఆ) పథకం పనుల కోసం ఖర్చు చేసిన మొత్తం; చేపట్టిన పనుల వివరములు;

(ఇ) ఈ ఎత్తిపోతల పథకం సాగునీటి సదుపాయాలకు ఉద్దేశించినదా లేక చెన్నై ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చడానికి ఉద్దేశించినదా;

(ఈ) జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జిటి)లో సదరు పథకంపై ఉన్న స్టేను తొలగించుటకు 2020-24 మధ్య కాలంలో తీసుకున్న చర్యలు ఏమి?

36.

## RAYALASEEMA LIFT IRRIGATION SCHEME

***14429-Q-** Sarvasri Bhumireddy Ramagopal Reddy, B. Tirumala Naidu, Beeda Ravichandra:- Will the MINISTER FOR WATER RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) whether the works of Rayalaseema Lift Irrigation Scheme have been stopped;

(b) the amount spent thereon; the details of works that have been carried out;

(c) whether the Lift Irrigation Scheme intends for irrigation facilities or to meet the drinking water needs of Chennai people;

(d) the steps taken to vacate the stay on the said scheme before the National Green Tribunal (NGT) during 2020-24?

37.

## కస్టడీ మరణాలు

***14446- Q -** డా. మొండితోక అరుణ కుమార్, శ్రీమతి వరుదు కళ్యాణి:- హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో కస్టడీ మరణాలు మరియు పోలీసుల వేధింపులు వంటి ఘటనలు పెరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అటువంటి ఘటనలకు బాధ్యులైన వారిపై ఏవైనా చర్యలు తీసుకున్నారా; ఆ వివరములు ఏమి?

37.

## CUSTODIAL DEATHS

***14446-Q-** Dr. Monditoka Aruna Kumar, Smt. Varudu Kalyani:- Will the MINISTER FOR HOME be pleased to state:

(a) whether it is a fact that incidents of custodial deaths and police harassment have increased at several places in the state;

(b) if so, whether any action has been taken against the persons responsible for such incidents; the details thereof?

38.

## నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి

***14474- Q -** సర్వశ్రీ బి. తిరుమల నాయుడు, పేరాబత్తుల రాజశేఖరం, శ్రీమతి కావలి గ్రీష్మ ప్రసాద్:- కార్మిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికుల సంఖ్య ఎంత;

(ఆ) వీరికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరములు ఏమి;

(ఇ) సంవత్సరాల వారీగా 2019 నుండి సదరు సంక్షేమ బోర్డుకు సమకూరిన సంక్షేమ నిధులు వివరములు ఏమి?

38.

## CONSTRUCTION WORKERS WELFARE FUND

***14474-Q-** Sarvasri B. Tirumala Naidu, Peraabathula Rajasekharam, Smt. Kavali Greeshma Prasad:- Will the MINISTER FOR LABOUR be pleased to state:

(a) the number of workers registered with the building and other construction workers welfare board, in the state;

(b) the details of the welfare schemes being implemented to them;

(c) the year-wise details of the welfare funds accrued to the said welfare board since 2019?

39.

## 1/70 చట్టం కు సవరణలు

*14467-Q- డా. కుంభ రవిబాబు:- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో 1/70 భూ బదిలీ నియంత్రణ చట్టాన్ని సవరించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఆ) 1/70 చట్టానికి సవరణ కోరుతూ కొంతమంది గిరిజనేతరులు గౌరవ సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకొరకు తీసుకున్న చర్యలు ఏమి;

(ఈ) 1/70 చట్టం అమలులో ఉందని తెలిసి కూడా గిరిజన ప్రాంతంలో నవయుగ ప్రైవేటు కంపెనీకి హైడ్రో పవర్ ప్లాంటు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా; అయినచో, అందుకు గల కారణాలు ఏమి?

40.

## గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం డిమాండ్

*14424- Q - శ్రీ కొణిదెల నాగేంద్ర రావు:- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి అవసరమైన సీట్ల లభ్యతను ప్రభుత్వం అంచనా వేసినదా;

(ఆ) అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు సీట్ల కొరత, వసతి గృహాల లేమి మరియు తగిన మౌలిక సదుపాయాలు లేని కారణంగా ప్రవేశాలు పొందలేకపోతున్న విషయం వాస్తవమేనా;

(ఇ) ప్రవేశాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి సదరు విద్యాసంస్థలలో సీట్ల సంఖ్యను పెంచడంతో పాటు వసతి గృహాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను విస్తరించడానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా;

(ఈ) అయినచో, ఆ వివరములు ఏమి?

అమరావతి
19-08-2026

ప్రసన్న కుమార్ సూర్యదేవర
సెక్రటరీ-జనరల్, శాసన వ్యవస్థ

39.

## AMENDMENTS TO THE ACT 1/70

*14467-Q- Dr. Kumbha Ravibabu :- Will the MINISTER FOR TRIBAL WELFARE be pleased to state:

(a) whether the Government has any proposal to amend the 1/70 Land Transfer Regulation Act in the Tribal areas of the state;

(b) whether the Government has noticed that a petition was filed by certain non-tribals before the Hon.Supreme Court seeking amendment to the Act 1/70;

(c) if so, the measures taken thereon;

(d) whether it is also a fact that the Government has accorded permission to Navayuga Private Company to establish Hydro Power Plant in a tribal area, despite knowing that the Act 1/70 is in force; if so, the reasons therefor?

40.

## DEMAND FOR ADMISSIONS INTO TRIBAL WELFARE RESIDENTIAL SCHOOLS

*14424Q- Sri Konidela Nagendra Rao:- Will the MINISTER FOR TRIBAL WELFARE be pleased to state:

(a) whether the Government has assessed the availability of seats required to meet the demand for admissions in the Tribal Welfare Residential Schools located in the Scheduled Areas;

(b) whether it is a fact that eligible tribal students are unable to obtain admission due to shortage of seats, lack of hostels accommodation and inadequate infrastructure facilities;

(c) whether the Government proposes to increase the number of seats and extend hostel accommodation and other infrastructural facilities in said institutions to meet the increasing demand for admissions;

(d) if so, the details thereof?

Amaravati
19-08-2026

**PRASANNA KUMAR SURYADEVARA**
Secretary-General to Legislature

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati.